వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 196
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
మే 05, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## సీహెచ్ సీలో వైద్యుల నిర్లక్ష్యం

- బాలింతకు సీరియస్
- ఆందోళనకు దిగిన బంధువులు
- విచారణ చేపట్టిన డీఎంహెచ్ఓ అప్పయ్య

# అన్నీ అక్రమాలే



అక్రమార్జనే లక్ష్యంగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. కాసులకోసం తప్పల మీద తప్పులు చేస్తున్నారు. గత ఏడాది క్వారీలో మిగిలి పోయిన ఇసుకనే విక్రయిస్తున్నామంటూ ఎలాంటి అనుమతులు లేకుండానే నెల రోజులుగా అక్రమంగా అమ్మకాలు చేపడుతున్నారు. పెద్దపల్లి జిల్లా క్వారీనుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అసలు ఇసుక క్వారీలే లేని వల్లెంకుంట పేరుతో విక్రయించడం విస్మయానికి గురిచేస్తోంది. దీనికితోడు తమ అక్రమ దందాకోసం మానేరు నదిలోనే అక్రమంగా మెటల్ రోడ్డు నిర్మించారు. చెక్ డ్యాంలో మెటల్ రోడ్డు ఏర్పాటు చేయడమే తప్పిదమయితే రోడ్ నిర్మాణానికి సైతం ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు అవతల ఉన్న సోమన్ పల్లి అటవీ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున అక్రమ మార్గంలో మొరం తరలించడం మరో తప్ప. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే అధికారుల కనుసన్నల్లోనే అక్రమ దందా మూడు టిప్పర్లు.. ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా సాగుతోందన్న ప్రచారం ఉంది. మల్హార్ మండలంలోని వల్లెంకుంట పేరుతో సాగుతున్న ఇసుక దందాతోపాటు అక్రమంగా తరలించిన మొరంతో చెక్ డ్యాంలో నిర్మించిన రోడ్డుపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అక్రమార్కులకు చెక్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. - వరంగల్ వాయిస్, మల్హార్

**అసలే ఇసుక దందా**

దానికోసం చెక్ డ్యాంలోనే మెటల్ రోడ్డు నిర్మాణం

అదీకూడా అక్రమంగా తరలించిన మొరంతోనే..

కాసుల కోసం వల్లెంకుంట ఇసుక క్వారీలో నయా దందా

అయినా స్పందించే వారు కరువు




## మేమెంతో.. మాకంతా

- ముదిరాజ్ లు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి
- బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చాలి
- ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు
- అమరవీరుల స్తూపం వద్దకు చేరిన ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర



## శ్రీ భద్రకాళి భద్రేశ్వరుడి కల్యాణోత్సవంలో పద్మశాలీలు

- కన్నుల పండువగా ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున హాజరైన కులస్తులు



# అన్నీ అక్రమాలే

- అసలే ఇసుక దందా
- దానికోసం చెక్ డ్యాంలోనే మెటల్ రోడ్డు నిర్మాణం
- అదీకూడా అక్రమంగా తరలించిన మొరంతోనే..
- కాసుల కోసం వల్లెంకుంట
- ఇసుక క్వారీలో నయా దందా
- అయినా స్పందించే వారు కరువు




**వరంగల్ వాయిస్, మల్హర్ :** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని వల్లెంకుంట (అడవి సోమనపల్లి) ఇసుక క్వారీలో నయా దందా కొనసాగుతోంది. గత ఏడాది క్వారీలో మిగిలి పోయిన ఇసుకనే విక్రయిస్తున్నామంటూ గత నెల రోజులుగా అక్రమంగా అమ్మకాలు చేపడుతున్నారు. వల్లెంకుంట ఇసుక క్వారీ సరిహద్దులు మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం నుంచి ఎగువన ఉన్న నైన గుళ్ళ వరకు ఉన్నాయి. అసలు ఇసుకే లేని వల్లెంకుంట క్వారీ నుంచి గత నెల రోజులుగా ఇసుక ఎలా రవాణా అవుతుంది అన్న విషయం అధికారులకే తెలియాలి.

### చెక్ డ్యాంలో రోడ్డు..

2024 జూలై నెల నుంచి 2025 మార్చి నెల వరకు మానేరు నదిపై ఉన్న చెక్ డ్యాంలో పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉండటంతో ఇసుక తీసి నిలువ చేసే అవకాశం లేదు. ఏప్రిల్ నెలలో మానేరు నదిపై ఉన్న చెక్ డ్యాంలో నీటి నిలువలు అడుగంటి పోవడంతో ఇసుక తీసి నిల్వ చేయడానికి వీలుగా మానేరు నదిలో వల్లెంకుంట క్వారీ యాజమాన్యం గత వారం రోజులుగా మెటల్ రోడ్ నిర్మాణం చేపడుతోంది. రోడ్ నిర్మాణానికి సైతం ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు అవతల ఉన్న సోమన్ పల్లి అటవీ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున మొరం తరలిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### రూ.2 నుంచి 3 వేల అధికం..

ఇదిలా ఉండగా గత నెల రోజులుగా వల్లెంకుంట క్వారీ పేరున ఆన్ లైన్ లో ఇసుక అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. ఒక్కో లారీకి రూ.2 వేల నుంచి 3 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తూ ఇసుక అక్రమ రవాణా వ్యాపారం మూడు టిప్పర్లు ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా దర్జాగా నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం మిగిలిన ఇసుక ఈ సంవత్సరం అమ్ముతున్నామంటూ క్వారీ యాజమాన్యం బుకాయిస్తున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. మానేరు నదికి అవతలి వైపు ఉన్న పెద్దపల్లి జిల్లా ఇసుక క్వారీల ఇసుకను వల్లెంకుంట క్వారీ పేరు మీదుగా అమ్ముతున్నారు అని దీనికి అధికారులు సైతం సహకరిస్తున్నారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వల్లెంకుంట ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని అడ్డూ అదుపూ లేని తవ్వకాలతో వర్షాకాలంలో మానేరు నది తన దిశను మార్చుకొని సమీప గ్రామాల పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# వినతులు పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి 143 వినతులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులు పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ

- కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా డీసిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించి ప్రధాన నాలా పనులను వారంలోగా పూడికతీత పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన చాలా ఫిర్యాదుల పరిష్కారం చూపక పోవడం వల్ల అవే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిని పక్కగా అరికట్టాలని, దరఖాస్తు దారులకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

- 12,13,22 డివిజన్లలో ర్యాలీ
- అధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కొండా దంపతులు ఆదేశం మేరకు సోమవారం వరంగల్ తూర్పు ని యో జ క వ ర్గం లో ని దేశాయిపేట్ బొడ్రాయి జంక్షన్ నుంచి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని పార్టీ శ్రేణులు కన్నుల పండువగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్ ఫోటో చేత పట్టుకొని నగరంలోని 12,13,22 డివిజన్లలో ఈ ర్యాలీ సాగింది. దారి పొడుగునా ఇంటింటికీ కరపత్రాలను అందజేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. భారత దేశంలో కులగణన చేపట్టాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. రాహుల్ కోరిన మేరకు దిగొచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణనకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాస్, కంకల సదానందం, వసీం, కత్తెరశాల వేణుగోపాల్, జారతి రమేష్, తోట వేణు, మడిపల్లి కృష్ణ, కరుణాకర్, శ్రీధర్, రామకృష్ణ, మబ్బు ప్రవీణ్, కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, బసవరాజు కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, వాస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, ముష్క మల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీహెచ్ సీలో వైద్యుల నిర్లక్ష్యం

- బాలింతకు సీరియస్
- ఆందోళనకు దిగిన బంధువులు
- విచారణ చేపట్టిన డీఎంహెచ్ఓ అప్పయ్య



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని సీహెచ్ సీలో వైద్యుల నిర్లక్ష్యం ఓ మహిళ ప్రాణాల మీదికి తెచ్చింది. ప్రసవం కోసం వచ్చిన ఓ మహిళకు డెలివరీ సమయంలో ఇబ్బంది కలగడంతో వైద్యులు సర్జరీ చేశారు. ఆ సమయంలో వైద్యుల నిర్లక్ష్యంపై ఆదివారం సీహెచ్ సీలో బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. వారం రోజులు క్రితం ఓ మహిళ డెలివరీ కోసం సీహెచ్ సీలో చేరగా 3.5 కేజీ బేబీ డెలివరీ కోసం సర్జరీ చేయాల్సి వచ్చింది. సున్నితమైన ప్రదేశం కాబట్టి, నరాలు చిట్లి బ్లీడింగ్ ఎక్కువ కావడంతో కొంత ఇబ్బంది ఏర్పడింది.



దీంతో వారు కడుపులోనే కాటన్ పెట్టి కుట్లు వేసి మరిచారు. ఆ కాటన్ ను మళ్లీ తీయాల్సి ఉండగా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాలింత ప్రాణాల మీదికొచ్చింది. దీంతో బాలింత బందువులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకొని ఆందోలన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి దోషులపై చర్యలు తీసుకుంటామంటూ హామీ ఇచ్చి వారిని శాంతింపజేశారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన ఘటనపై కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారులు అప్పయ్య, గౌతమ్ చౌహాన్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పేషంట్ బంధువుల అభిప్రాయం తెలుసుకున్నామని, నివేదికను కలెక్టర్ కు సమర్పించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, మే 05, 2025

# కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కారల్ మార్క్స్

## ■ సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధనిక పేద తేడాలు లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా కమ్యూనిస్టు సిద్ధాంతం పనిచేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో కారల్ మార్క్స్ 207వ జయంతిని నిర్వహించిన సందర్భంగా కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి మేకల రవి మాట్లాడుతూ సమాజంలోని అన్ని రకాల సమస్యలు పెట్టుబడిదారీ విధానం వల్లనే వస్తున్నాయని, దానికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రూపొందించిన కారల్ మార్క్స్ ప్రపంచానికే దిక్సూచిగా నిలిచాడన్నారు. అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొని అవిశ్రాంతంగా కృషి చేసి తన జీవితం ప్రపంచానికి అంకితం చేసిన కారల్ మార్క్స్ మహనీయుడని, ఏంజెల్స్ సహకారంతో తుది శ్వాస వరకు అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించేలా శ్రమించారన్నారు. మార్క్సిజమ్ వెలుగులో మనదేశంలో అన్ని వర్గాల ప్రజలు ఉద్యమిస్తే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అందుకోసం కారల్ మార్క్స్ స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలని, తమను తామే విముక్తి చేసుకోవాలని కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.కె భాష్మీయా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుంపెల్లి మునీశ్వరుడు, దండు లక్ష్మణ్, సంగి ఎలేందర్, జిల్లా సమితి సభ్యులు ఎండీ అక్బర్, నాయకులు ఎండీ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థిరమైన లక్ష్యంతోనే విజయం సాధ్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కల్లెడ అపార్ట్‌మెంట్ ఓనర్స్ అండ్ టెనెంట్స్ వెల్ఫేర్ సొసైటీ, డాక్టర్ నేహా అగర్వాల్‌ను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, జీవితంలో స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నేహా అగర్వాల్ ఇటీవల నిర్వహించిన తెలంగాణ గ్రూప్-1 సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 33వ ర్యాంక్ సాధించి అద్భుతమైన విజయం పొందారు. ఆమెకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) పదవి లభించే అవకాశం ఉంది. విద్యారంగంలోనూ ఆమె ఎన్నో విశేషాలు సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీ.ఏ., ఎల్.ఎల్. బీలో, నల్సార్ లా విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.ఎం లో ర్యాంక్-1తో డబుల్ గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. అలాగే తెలంగాణ పీజీ లాసెట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఇంకా, ఇంటర్మీడియట్‌లో ఎంఈసీ విభాగంలో రాష్ట్ర ర్యాంక్-1 పొందారు. పాఠశాల రోజుల నుంచి అత్యుత్తమ విద్యార్థిగా నిలిచిన నేహా, "భారతదేశంలో గోప్యత, డేటా రక్షణ హక్కుల స్పెషలైజేషన్" మీద న్యాయశాస్త్రంలో పీహెచ్.డీ పొందారు. ప్రస్తుతం నల్సార్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అంతకు ముందు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యూజీసీ సీనియర్ రీసెర్చ్ ఫెలోగా సేవలందించారు. లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీలో సీనియర్ టీచింగ్ కన్సల్టెంట్‌గా కూడా ఆమెకు అనుభవం ఉంది. హనుమకొండలోని ప్రముఖ వ్యాపారులు మధుమతి, ఉమేష్ అగర్వాల్ దంపతుల కుమార్తె అయిన నేహా, తమ కృషి, పట్టుదలతో విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమెను కల్లెడ అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి సహా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. యువత ఆమె విజయాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు.

# ప్రజావాణిలో మాజీ సర్పంచ్ ఆవేదన



**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నడికూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు తన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎన్నిసార్లు అధికారులను కలిసినా స్పందన లేకపోవడంపై జిల్లా కలెక్టర్‌తో వాగ్వివాదానికి దిగారు. దీనికి స్పందించిన కలెక్టర్, సమస్యను ప్రభుత్వానికి నివేదించామని చెప్పడంతో, రవీందర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అతడిని సభ నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రవీందర్ రావు, గత ప్రభుత్వ సమయంలో డబ్బులు లేకపోయినా గ్రామ అభివృద్ధికి వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి పనిచేశానని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా ఆ అప్పులను తీర్చలేక కుటుంబం తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి లోనైందని వివరించారు. అప్పట్లో అధికారుల ఒత్తిడికి లోనై అభివృద్ధి పనులు చేపట్టామని, ఇప్పుడు అదే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సోదా రామకృష్ణకు ఘన సత్కారం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ చైర్మన్‌గా సోదా రామకృష్ణ విజయవంతంగా ఐదేళ్ల పరిపాలన కాలాన్ని పూర్తి చేసిన సందర్భంగా, హనుమకొండలోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. సోదా రామకృష్ణ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎదిగిన సామాజిక, రాజకీయ నాయకుడని, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంతో పాటు అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన చురుకుగా పాల్గొనడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ నగర అధ్యక్షుడిగా ఎన్నో సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, తన నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. పరకాల మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్సీ రిజర్వేషన్‌కి వచ్చిన నేపథ్యంలో, ఆయన సతీమణి అయిన సోదా అనిత రామకృష్ణ స్థానిక ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజయం సాధించి, చైర్మన్ పదవిని చేపట్టారు. వారి పాలనలో పరకాల పట్టణం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది. పారదర్శకత, నిజాయితీ, ప్రజలకు అందుబాటు వంటి విలువలతో ఐదేళ్ల పాటు ప్రజాసేవ చేశారు. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి, పక్షపాతం వంటి అంశాలకు చోటు ఇవ్వకుండా ఉత్తమ పాలనను అందించారు. కరోనా కాలంలో కూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, అవసరమైన సేవలు అందించారు. వీరి పనితీరు ఫలితంగా పరకాల మున్సిపాలిటీకి రాష్ట్ర గవర్నర్ అవార్డు లభించగా, అనితా రామకృష్ణ ఉత్తమ మున్సిపల్ చైర్మన్‌గా గుర్తింపు పొందారు. తాను వచ్చిన ఉద్యమ మూలాలను మరువకుండా, మంద కృష్ణ మాదిగ పిలుపులకు తన శక్తికి మేరుగా మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. "ఆయన నుంచి పొందిన స్ఫూర్తి నన్ను నడిపిస్తుంది" అని రామకృష్ణ బహిరంగంగా చెబుతారు. భవిష్యత్తులో రామకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, కేయూ ఇంచార్జి కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాజేష్, ఎర్ర రాము, వరదరాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజుల వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖాధికారి గాదె లింగారెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, సంగీతంతో సహా వివిధ రంగాలలో నైపుణ్యాలు, జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. 60 మంది విద్యార్థులకు గాను ప్రతిరోజూ శిక్షణ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సాగుతుందని, శిక్షణ అనంతరం స్నాక్స్, అరటి పండ్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# 'దారి' లేక నిలిచిన ధాన్యం కొనుగోళ్లు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** లారీలు వెళ్లే దారి లేక మండలంలోని కొయ్యూరు ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. 10 రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ఐకేపీ కేంద్రంలోకి లారీలు వెళ్లే వీలు లేకుండా ప్రైవేట్ వ్యక్తులు మా భూమి అంటూ అడ్డుగా ఫెన్సింగ్ వేయడంతో రైతులు, కేంద్రం నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రంలోకి లారీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిపై భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చర్చలు జరపకూడదన్న వ్యాఖ్యలు దుర్మార్గంగా, నిరంకుశతను ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. వెంకట్రాములు వెల్లడించిన ప్రకారం, మావోయిస్టులతో చర్చలు జరపాలని అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు డిమాండ్ చేస్తుండగా, కేంద్రం మాత్రం శాంతికి మార్గం చూపకుండా కఠినంగా వ్యవహరించడం బాధాకరమని చెప్పారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని కర్రెగుట్టల ప్రాంతంలో గత కొన్ని రోజులుగా భారీ మిలటరీ దళాలను మోహరించి, వేలాది మంది దళాలతో ఓ మారణ హోమం సృష్టించారని ఆయన విమర్శించారు. ఈ చర్యలు అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యవాదులు, మానవతావాదులు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు ఈ నరమేధాన్ని ఖండించాలని, బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడిచి, 'కగార్ ఆపరేషన్' నిలిపి, శాంతియుత చర్చల కోసం ముందడుగు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో 37 మందికి జరిమానా

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 37మందిని కోర్టులో హాజరు పరుచగా, వరంగల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.48,800 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపాలి

**➲ మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి**



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మావోయిస్టులపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో శాంతి చర్చలు ప్రారంభించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య సోమవారం ఈ విషయాన్ని స్పష్టం చేశారు. బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ నేతృత్వంలో వారు ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట అమాయక గిరిజనులపై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా, ప్రజాస్వామ్య విరోధంగా చర్యలు తీసుకుంటోందని తీవ్ర విమర్శలు చేశారు. మావోయిస్టులతో చర్చలు జరపలేమని బీజేపీ నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు. మావోయిస్టులు ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కర్రెగుట్టలలోని పోలీసు బలగాలను వెనక్కు రప్పించి చర్చలకు మార్గం వేయాలని, తద్వారా ఆదివాసీ ప్రజల ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల కుమార్, పులిచేరు పైడి, అమ్ముల అశోక్ యాదవ్, చెన్నబోయిన పవన్ యాదవ్, గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి, వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 7న ఆరాధన మహోత్సవాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ భద్రకాళి రోడ్డులోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన, గురుపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ కార్యక్రమాల గురించి ఆలయ అధ్యక్షుడు మారేడోజు సదానందాచారి, ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి పెంటయ్య చారి, కోశాధికారి బెజ్జంకి బ్రహ్మయ్య చారి తెలియజేశారు. ఈ మహోత్సవాల్లో ముఖ్య అతిథులుగా దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొననున్నారు. విశిష్ట అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ స్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి హాజరుకానున్నారు. అదేవిధంగా, శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, భద్రకాళి దేవస్థానం చైర్మన్ భద్రకాళి శేషు, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మామునూరు ఏసీపీ బొంపెల్లి తిరుపతి తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారు.

# దయాశీలకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎం ఆసుపత్రికి చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ (గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్) గా ఇటీవల నియమితులైన దయాశీలను సోమవారం ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం (ఐఎన్ టీయూసీ 3194), ఎంజీఎం ఆసుపత్రి బ్రాంచ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘం ప్రతినిధులు దయాశీలను అభినందిస్తూ, ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందే రోగులకు మెరుగైన సేవలందించే విషయంలో తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐఎన్ టీయూసీ 3194 ఎంజీఎం బ్రాంచ్ ప్రతినిధులు ప్రీతిసజిని, సరళారాణి, సల్మా, అపర్ణతో పాటు నర్సింగ్ సిబ్బంది, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ టాయిలెట్ వినియోగంపై దివ్యాంగుల వేదిక ఆవేదన



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** భారత ప్రభుత్వం 2016లో ప్రవేశపెట్టిన దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం, వారి కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా పేర్కొనబడినప్పటికీ, ఈ నిబంధనలు పలు చోట్ల అమలు కావడంలేదని దివ్యాంగుల సామాజిక వేదిక వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని జీవో నంబర్ 30 పేర్కొంటున్నదనీ, ఇందుకు అనుగుణంగా హనుమకొండ కలెక్టరేట్ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రత్యేకంగా నిర్మించిన ఫ్రెండ్లీ టాయిలెట్‌ను వినియోగంలోకి తీసుకురాకుండా, దానిని స్టోర్ రూమ్‌గా మార్చి చెత్త వేయడం దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ తక్షణమే స్పందించి, ఫ్రెండ్లీ టాయిలెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంఘాల స్వాతికి డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో సఫరింగ్ అండ్ ప్రొటెస్ట్ ఇన్ సెలెక్ట్ నవల్స్ ఆఫ్ గీత హరిహరన్ అండ్ అనిత నాయనాయర్ అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ దీపా జ్యోతి పర్యవేక్షణలో సమర్పించినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణధికారి డాక్టర్ కట్ల రాజేందర్ సంఘాల స్వాతికి డాక్టరేట్ ప్రకటించారు. స్వాతి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలోనూ, కాకతీయ విశ్వవిద్యాలయంలోని పలు కీలక విభాగాలలో ను పనిచేసే అధికారుల మన్ననలు పొందారు. స్వాతికి డాక్టరేట్ ప్రకటించి నందుకు గాను దూరవిద్య కేంద్రం ఉద్యోగ సంఘం నాయకులు ఉద్యోగులు , కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగులుహర్షం వ్యక్తం

# మరపురానిది ఆత్మీయ సమ్మేళనం




**వరంగల్ వాయిస్, భీమారం :** వయస్సు పక్కనబెట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణారావు అన్నారు. హనుమకొండలోని భీమారం వద్ద సోమవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమ్మేళనం ధర్మసాగర్ మండలానికి చెందిన పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974–75 ఎస్.ఎస్.సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ కృష్ణారావు స్వయంగా ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కావడం ఈ కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన విద్యార్థి దశలో కలిగిన మధురానుభూతులను నెమరేసుకుంటూ, పాత జ్ఞాపకాలతో కూడిన ఈ ఆత్మీయ సమ్మేళనం మరపురానిదిగా మిగిలిపోతుందని అన్నారు. అలాగే, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. 60 ఏళ్ల వయస్సు దాటి విశ్రాంతి తీసుకోకుండా ఇంకా సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 1974–75 బ్యాచ్‌కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త మామిడాల సురేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉపేందర్ సహా అనేక మంది పూర్వ విద్యార్థులు ఈ సభలో పాల్గొని, పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** వరంగల్ నగరంలోని రంగశాయిపేట 42వ డివిజన్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని యోగ గురువు బొలిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.చంద్రశేఖర్ ఆర్య హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. విశిష్ట అతిథిగా ఆయుష్ డిపార్ట్మెంట్ డిస్టిక్ ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మైదం రాజు పాల్గొన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, డాక్టర్ కె. రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రామకృష్ణారెడ్డి, డిప్యూటీ జైలర్ శంకేసి వెంకటేశ్వర్లు, కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహ రాములు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ, “శారీరక ఆరోగ్యానికి యోగానే మార్గం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యోగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం యోగా గురువు బొలిశెట్టి కమలాకర్‌కు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా కోచ్‌లు తీగల రాజు, డాక్టర్ మైదం రాజు, కోట రజిత, హేమలత, మౌనిక, జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ పాషా, సాంబేశం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరి మృతి, మరొకరికి గాయాలు**



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి మరొకసారి రక్తమోడింది. గత 15 రోజుల్లో 5కుపైగా రోడ్డు ప్రమాదాలు సంభవించిన ఈ మార్గంలో తాజాగా మరో దుర్ఘటన చోటు చేసుకుంది. సోమవారం మధ్యాహ్నం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ బస్టాండ్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో అన్నాచెల్లెళ్లు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి ఓ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న చెల్లెలు విజయ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె అన్న లింగస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలు స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్ గ్రామానికి చెందినవారు కాగా, గాయపడ్డ లింగస్వామి కొమ్మల్ల గ్రామానికి చెందినవాడు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స

**◆ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి**
**◆ ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచ గతిని మార్చిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. కారల్ మార్క్స్ 207వ జయంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంత కర్త, మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ అని అన్నారు. ప్రపంచంలో పెట్టుబడిదారీ సమాజానికి మార్క్సిజం ఒక్కటే ప్రత్యామ్నాయం అని అన్నారు. సమానత్వానికి, సామాజిక న్యాయానికి, నిరుద్యోగ నిర్మూలనకు మార్క్సిజం ఒక్కటే ఔషధం అని అన్నారు. ఎర్రజెండా నీడన పేద మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, నాయకులు మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, ఏషబోయిన శ్రీనివాస్, కొట్టేపాక రవి, మాలోతు శంకర్, ఏదునూరి వెంకటరాజం, కండె నర్సయ్య, దామెర సుదర్శన్ పాల్గొన్నారు.

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** భూభారతి చట్టం అమలు నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులో భాగంగా జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా మండలంలోని విశ్వనాథపురం, కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులకు సదస్సుల నిర్వహణ తీరుపైన కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతో పాటు వాటికి సంబంధించిన ఆధారాలను కూడా దరఖాస్తుతో సమర్పిస్తే.. అట్టి సమస్య లు సత్వరంగా పరిష్కరించేందుకు సులుభమవుతుందన్నారు. అనంతరం ఘనపూర్, విశ్వనాథపురంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన ఏ ఒక్క ధాన్యం గింజ కూడా కేంద్రాల్లో ఉండకూడదని, కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు. ఓపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతా జన్మోత్సవ వేడుకలు



● మోహనకృష్ణ భార్గవ

**వరంగల్ వాయిస్, జనగామ :** శ్రీ సీతా జన్మోత్సవం –సీతానవమి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం విశ్వహిందూ పరిషత్ –మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో వైభవోపేతంగా వేడుకలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో సీతాదేవి విగ్రహానికి విశేష ఆరాధనలు జరిపారు. అనంతరం మహిళలు అందరు కలిసి మహా నీరాజనం పట్టారు. సీతారామ నామస్మరణలు, భజనలు జరిపారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సీతాదేవి జన్మకారణాన్ని, నిర్వహించిన ధర్మ సంస్థాపన కార్యాలను, సీతామాత జీవించి సమాజానికి బోధించిన గృహస్థ మహిళా ధర్మాలను, నేటి కాల పరిస్థితులలో మహిళలు, యువతులు సీతాదేవిని ఆదర్శంగా తీసుకోవలసిన సూత్రాలను బోధించారు. సర్వకాల సర్వావస్థలయందు మహిళలు తమ ధర్మాన్ని వీడకూడదని, మహిళలు మహాలక్ష్మి, శక్తి స్వరూపాలని మరువకూడదని, నిరంతరం ఆధ్యాత్మిక, ధార్మిక చింతనలో గడపాలని, చైతన్యవంతమైన నవతరాన్ని నిర్మిస్తూ సాధికారత వైపు అడుగులు వేయాలన్నారు. తమ పిల్లలకు సనాతన ధర్మం పట్ల పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. పాశ్చాత్య విషసంస్కృతుల ప్రభావం, మతమార్పిడులు, లవ్ జీహాద్ వంటి ఉమెన్ ట్రాఫికింగ్ వంటి అనేక సవాల్లు మనముందు ఉన్నాయని, మన ధర్మాన్ని, సంస్కృతులని, పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని మాతృమూర్తులు అందుకోసం ముందు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యెలసాని నాగమణి, గజ్జెల అలివేలు, జక్క జ్యోతి, కందాడి వరలక్ష్మి, పాశం విమలారాణి, మేకల శ్రీవాణి, కవిత, పక్కీరు దీప్తి, సుజాత, రత్నమ్మ, రజిత, శైలజ, సుజాత, సత్యలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, భార్గవి, రాములమ్మ, ఉమారాణి, సత్తమ్మ మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కందాడి యాదగిరి, చక్రాల పోచన్న, సిద్దిమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతుల సమస్యలకు చెక్

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లోని కొడవటంచ, లింగాల గ్రామాల్లో సోమవారం నిర్వహించిన "భూభారతి అవగాహన సదస్సు"లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వము మేధావులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి కొత్త చట్టమైన భూభారతి తీసుకువచ్చిందని తెలిపారు. ధరణి వల్ల భూముల పట్టా జారీ లోపాలు జరిగితే అప్పీలు చేయడం కష్టమవుతోందని, రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని చెప్పారు. భూభారతి చట్టం ద్వారా ఈ లోపాలను సరి చేసి, రైతులకు న్యాయం అందించేందుకు తహసీల్దార్ నిర్ణయాలపై ఆర్డీఓ, కలెక్టర్, చివరికి భూ ట్రిబ్యునల్ వరకూ అప్పీల్ చేసే అవకాశం కల్పించామని వివరించారు. ఇకపై భూముల కొనుగోలు, అమ్మకాల్లో లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారానే హద్దులు నిర్ణయించి మ్యాపులు తయారు చేస్తారు. వాటిని పట్టాదారు పాస్ పుస్తకాల్లో నమోదు చేస్తారని, భూములకు 'భూదార్' అనే ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూ రికార్డులు సవరణ చేసుకునే అవకాశం ఉంటుంది. అవగాహన సదస్సులో దరఖాస్తు చేసిన రైతులకు పత్రాలు పరిశీలించి జూన్ 2న పట్టా పాస్ పుస్తకాలు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాల నరసయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కొడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఇతర కాంగ్రెస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ నాయకులు ఎడ్డే బాబురావు కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాబురావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరకాల మండలం వెంకటాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి విజేందర్ రావు తల్లి ప్రమీల ఇటీవల మృతిచెందగా నేడు వారి కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"రైతుల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, సాగుఖర్చును తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం, రైతు సోదరులకు రశీదులను భద్రపరుచుకోవడం, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. వీటితో పాటుగా వెంకటాపూర్ గ్రామంలోని వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజు, డాక్టర్ కె.స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటం రాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ మోటార్ల చోరీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతులు తమ పొలాల వద్ద అమర్చుకున్న వ్యవసాయ విద్యుత్ మోటార్లు చోరీ అయిన సంఘటన మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో జరిగింది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, మేకమల్ల స్వామి, మల్ రెడ్డి పున్నారెడ్డి, మరో రైతుకు చెందిన ఐదు వ్యవసాయ మోటార్లు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిపారు. సోమవారం రోజున రైతులు తమ పొలాల వద్దకు వెళ్లి చూడగా స్థానిక వాగులో అమర్చిన మోటార్లలోని కాపర్ వైర్ ను వేరుచేసి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. రైతుల మోటార్లలోని వైర్ ను ఎత్తుకు వెళ్లడం వలన విద్యుత్ మోటార్లు పనిచేయవని, తిరిగి కొత్త మోటర్లు కొనాల్సిందేనని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సంఘటనపై రైతులు పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# చంద్రమౌళి మృతి తీరని లోటు

## నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి రేగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోల్లేపెల్లి చంద్రమౌళి (50) గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చంద్రమౌళి మరణవార్త తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం చివరి వరకు పాటుపడ్డారని సంతాపం తెలిపారు. చిన్న వయసులో చంద్రమౌళి గుండెపోటుతో హఠాన్మరణం చెందడం వారి కుటుంబానికి పార్టీకి తీరని లోటన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. పార్టీలకు అతీతంగా అందరితో కలివిడిగా ఉండే చంద్రమౌళి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామనీ కాంగ్రెస్, బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన టీఈఏ ఉద్యోగులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన మేన శ్రీనును తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. అడిషనల్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్, ఈసీ రజనీకాంత్, పీఆర్ క్లాస్ ఫోర్త్ మహిళా అధ్యక్షురాలు దూడపాక సరిత, ప్రధాన కార్యదర్శి వనజ కుమారి, కోశాధికారి బొచ్చు ప్రభ, జ్యోతి, సుమన్ రావు పాల్గొన్నారు.

# ఒగ్గు కథతో బడిబాట ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఒగ్గు కథ ద్వారా ప్రచారం కల్పించారు. ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు నర్రా సతీష్ యాదవ్ బృందంతో చెప్పించారు. సామాన్య జనాల మనసుకు హత్తుకుపోయే విధంగా చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతను తల్లిదండ్రులకు ఒగ్గు కథ పాట రూపంలో వివరించారు. సామాజిక మాధ్యమాల ద్వారా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందాన్ని, ఒగ్గు కళా బృందాన్ని మండల విద్యాశాఖ అధికారి కె.హనుమంతరావు అభినందించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రమణా రెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచిన ప్రజానాయకుడు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదినోత్సవాన్ని సోమవారం శాయంపేట మండలంలో టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాయంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డి ఆయురారోగ్యాలతో ఎన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఆయన మరింత సేవ చేయాలని కోరారు. ఈ వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు, సవాసి రమేష్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్, చిలుకయ్య, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచులు వలపదాస్ చంద్రమౌళి, బొమ్మకంటి సాంబయ్య, రఘుపతి రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, గడిపే విజయ్, ధైనంపల్లి సుమన్, పోతు రమణారెడ్డి, సావుళ్ల కిష్టయ్య, నర్ర రాజు, ఆకుల లక్ష్మణ్, కల్వాల శ్యామాజీ, అట్ల తిరుపతి, రంగు మహేందర్, కొమ్ముల రాకేష్, కరుణ్ బాబు, పైండ్ల భానుచందర్, పైండ్ల శంకర్, పైండ్ల శ్రీనివాస్, కోగీల రవికిరణ్, కుతాటి రమేష్, మామిడి శంకర్, ప్రశాంత్, ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, రామరాజు, రమేష్, మొగిలి, సుభాష్, వైద్యుల సాంబరెడ్డి, మస్కి సుమన్, నాగరాజు, దేవయ్య, రేణిగుంట్ల సంతోష్, కర్ణాకర్ పాల్గొన్నారు.

# దున్నాల చలపతిరావు సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యాశాఖలో 34 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన దున్నాల చలపతిరావు అవినాభావంగా పనిచేసిన విధి నిర్వహణ, సమర్పణ ధోరణి ఎంతో ప్రశంసనీయమని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు అన్నారు. ఇటీవల హనుమకొండ జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్గా పదవీ విరమణ చేసిన ఆయనకు ఆదివారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డైరెక్టర్ కృష్ణారావు, చలపతిరావు నిష్ఠ, నిజాయితీ, సమర్థతకు ప్రతిరూపంగా నిలిచారని, ఎందరో ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచిన వారన్నారు. ముఖ్యంగా ఆయన ఆరేళ్ల పాటు హనుమకొండ జిల్లాలో చేసిన సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, చలపతిరావుతో పని చేసిన సహోద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను అభినందించారు. వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన చలపతిరావు, ఉన్నత విద్యతో ఏపీపీఎస్సీ ద్వారా 1991లో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగంలో చేరారు. తదనంతరం ఆయన కార్యదర్శి స్థాయి వరకు ఎదుగుతూ పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఉద్యోగంలో చేరకముందు ఉపాధ్యాయుడిగా పని చేసిన ఆయన, ఎందరికో విద్యాబుద్ధులు నేర్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ఆర్. సురేందర్రెడ్డి, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అధికారుల దౌర్జన్యంపై రైతుల ఆవేదన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ ఆర్డీఓ, సంగెం మండల ఎమ్మార్వో, పోలీసులు కలిసి రైతుల వ్యవసాయ భూముల్లో జేసీబీలు, డోజర్లతో చదును చేస్తున్నారంటూ పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వారు చెప్పినట్లుగా, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి తమ భూములు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు రైతులు హైకోర్టులో కేసు వేశారు. ఈ కేసులో హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ, అధికారులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి భూములపై పనులు కొనసాగిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ చర్యలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. నూర సంపత్ కుమార్తో పాటు పలువురు రైతులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భయభ్రాంతులకు గురిచేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం, దౌర్జన్యంపై చర్యలు తీసుకుని, రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండలం నాంచారి మడూర్ గ్రామానికి చెందిన గిద్దె కంచు కృష్ణ మూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి శ్రీనివాస్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలుసనికినేని దేవమ్మ, దీకొండ మధు, మంద నరేందర్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, పనికర ఉపేంద్ర వెంకన్న, బంగారు రమేష్, దీకొండ ప్రభాకర్, నోముల ప్రభాకర్, సోషల్ మీడియా కోర్డినేటర్ గిద్దె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరపతి సంఘాలతో పేదలకు ఆర్థిక భరోసా

## కార్పొరేటర్ మరుపల్లి రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఉర్సులోని దీప్తి భారత్ పరపతి సంఘాల సంయుక్త సమావేశంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడినవారికి పరపతి సంఘాలు ఎంతో ఉపయోగంగా మారుతున్నాయని అన్నారు. సంఘ సభ్యులు వ్యక్తిగత నమ్మకంతో, ఎటువంటి కఠినమైన షరతులు లేకుండా తక్కువ వడ్డీతో రుణాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ రుణాలను సమయానికి చెల్లిస్తే సంఘాలు ఆర్థికంగా బలపడతాయని వివరించారు. పరపతి సంఘాల ద్వారా సభ్యులు తమ ఇంటి అవసరాలు తీరుస్తూ, చిన్నచిన్న వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు. కొంతమంది రుణాల సహాయంతో ఇల్లు నిర్మించుకున్నారని, కొందరు తమ బిడ్డల పెళ్లిళ్లను జరిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘ గౌరవాధ్యక్షులు బూర కృష్ణమూర్తి, అధ్యక్షులు గోపు సాగర్, వలస రాజమల్లు, ప్రధాన కార్యదర్శి ఎం.డి. యాకూబ్, ఎం.డి. ఫిర్దోజ్, ఉపాధ్యక్షులు తుమ్మ రమేష్ బాబు, సహాయ కార్యదర్శి ఓడపల్లి అజయ్ బాబు, కోశాధికారి ఎం.డి. కాజా పాషా, ఎం.డి. మోహినుద్దీన్, ఎం.డి. మక్బూల్, ఆఫీజ్, ఎం.డి. ఫక్రుద్దీన్, బూర ప్రమోద్ కుమార్, కందగట్ల రవి, దిద్దిరాజు, ఎం.డి. జమీల్, ఎం.డి. యాకూబ్ షరీఫ్, ఎం.డి. యూసుఫ్ (తబ్బు), కార్యవర్గ సభ్యులు, సాధారణ సభ్యులు పాల్గొన్నారు.






# హరిహర వీరమల్లు

## షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్

'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన –టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు– ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కర ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం. కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.

## బన్నీ- అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు– అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ– ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు–ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ–ం ఉన్నట్లు– సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు.



## శుభం ఓ మంచి మూవీ.. ఆదరించండి

### నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు–న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## ఊరమాస్ లుక్‌లో సుహాస్

నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు–తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ–షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు– తెలుస్తోంది. టీ–షర్టు మీద టీ– సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు– ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ–టె–న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో..





# మేమేంతో.. మాకంతా

- ముదిరాజ్ లు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి
- బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చాలి
- ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు
- అమరవీరుల స్తూపం వద్దకు చేరిన ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజ్ కులమని, కాని రిజర్వేషన్ ఫలాలు, రాజ్యాధికారం అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల క్రితం మేడారం సమక్క–సారలమ్మ ఆశీర్వాదంతో ప్రారంభమైన యాత్ర.. దిగ్విజయంగా సాగుతోంది. పాదయాత్ర ములుగు, నల్లబెల్లి, నర్సంపేట మీదుగా వరంగల్ కు చేరుకుంది. మండుటెండను సైతం లెక్క చేయకుండా.. అలుపెరగక ముందుకుసాగుతోంది. ఆదివారం రాత్రి దారం యువరాజ్ ముదిరాజ్ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. అక్కడి నుంచి అమర వీరుల స్తూపం వరకూ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజ్ ల ఆత్మగౌరవం కోసం పాదయాత్ర చేపట్టానన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. ఇప్పటికైనా మేమెంతో.. మాకంతా రాజకీయ ప్రాధాన్యం ఇవ్వకపోతే.. పార్టీలకు బుద్ధిచెబుతామని పేర్కొన్నారు. ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.1000 కోట్లు కేటాయించాలని, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజ్ లకు టికెట్లు కేటాయించాలన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కు పింఛన్ ఇవ్వాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్ యువకుడికి చెరువు శిఖంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు ప్రతి గ్రామంలో ముదిరాజ్ బంధువులు ఆత్మీయ స్వాగతం పలికారన్నారు. తన పాదయాత్రకు సహకరించిన ముదిరాజ్ కుల పెద్దలకు, ముదిరాజ్ లకు రుణపడి ఉంటానని దారం యువరాజ్ ముదిరాజ్ చెప్పారు.

# కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి

- వారికే పార్టీ పదవులు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అందుకే పార్టీ కోసం కష్టపడిన వారికే పార్టీ పదవులు దక్కుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం సోమవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కడియం కావ్య మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అన్నారు. ఆ బలంతోనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర పాల్గొన్నారు.

# ఎన్ కౌంటర్లు చేస్తామనడం హేయమైన చర్య




**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** బీజేపీ ప్రభుత్వం శత్రు దేశంపై కాకుండా సొంత ప్రజలపైనే దాడి చేస్తోందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ఎన్ కౌంటర్లు చేస్తామనడం హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలకు ముందుకు రావాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలకు సంబందించిన 111 మంది లబ్ధిదారులకు రూ.38,22,500 విలుగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందాలి అనుకునే వారు నేరుగా తనను కానీ, తన కార్యాలయంలో గాని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత క్లిష్టమైంది విద్యుత్ శాఖ

- సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలి
- ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అత్యంత క్లిష్టమైంది విద్యుత్ శాఖ అని అందుకే ఇక్కడ పని చేస్తున్న ప్రతి ఉద్యోగి, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం రంగశాయిపేటలోని ఎంకే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎండీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రతపై జానపద కళాకారులు కల్పించిన అవగాహన కార్యక్రమం అందరినీ అబ్బురపరిచింది. తదనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాల నివారణకు పెద్దపీట వేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులకు, అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా 1912 టోల్ ఫ్రీనంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కె.గౌతమ్ రెడ్డి, డీఈ టెక్నికల్ ఎ.ఆనందం, ఆపరేషన్ ఎస్.మల్లికార్జున్, ఏడీఈలు చంద్రమౌళి, సురేష్,కిషోర్, అసిస్టెంట్, సబ్ ఇంజనీర్స్, స్టాఫ్ పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుడి కల్యాణోత్సవంలో పద్మశాలీలు

- కన్నుల పండువగా ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున హాజరైన కులస్తులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ భద్రకాళి–భద్రేశ్వరుడి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఏడో రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించి సాయంకాలం సాలభంజిక వాహనంపై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగించారు. ఈ సమయంలో అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా విద్య, ఐశ్వర్యం, పరాక్రమం, అధికారం అన్నీ సమకూరుతాయని, సామ్రాజ్య ఐశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు కార్యక్రమాలకు పద్మశాలీలు ఉభయ తారకంగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పద్మశాలి కులస్తులు పెద్దఎత్తున హాజరై భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ దంపతులతో పాటు పద్మశాలి కులస్తులకు సన్నాయి వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జై మార్కండేయ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భద్రకాళి అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమాభిషేకం, పూలాభిషేకం, తేనాభిషేకం, పలు రకాల పూజా కార్యక్రమాల్లో పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉయ్యాల సేవలో పాల్గొని పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో పాటు పద్మశాలి మహిళలు పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి కులస్తులు సామూహిక అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కుసుమ సతీష్, హనుమకొండ జిల్లా మీడియా కో–ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వేణుగోపాల్, గోరంటాల రాజు, శ్యామ్, సాంబారి సమ్మారావు, బేతి అశోక్, డీఎస్ మూర్తి, ఆకిన వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ వంగరి సూర్యనారాయణ, దిడ్డి రమేష్, చిప్ప వెంకటేశ్వర్లు, వేముల సదానందం, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com